

ఓదెల : గుంపులలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



పెద్దపల్లి టౌన్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



జూలపల్లి : బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు తప్పవు

- పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి



సుల్తానాబాద్ : ప్రచారంలో పాల్గొన్న పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

సుల్తానాబాద్ నవంబర్ 24: పొరపాటున కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ కష్టాలు తప్పవని పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి అన్నారు. సుల్తానాబాద్‌లోని మూడో వార్డులో స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీతారమేశ్ గౌడ్, మాజీ జడ్పీటీసీ ఐల రమేశ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతితో కలిసి శుక్రవారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సీఎం కేసీఆర్ సుపరిపాలనను అందిస్తున్నారన్నారు. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. వారి మాయ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఈనెల 30న కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయబోయే పథకాలను వివరించారు. కౌన్సిలర్లు పసెడ్ల మమతసంపత్, పారుపల్లి జ్ఞానేశ్వరి, కూకట్ల గోపి, గొట్టం లక్ష్మి, అనుమాల అరుణ బాపురావు, రేవెల్లి తిరుపతి, గుర్రాల శ్రీనివాస్, నాయకులు పల్ల సురేశ్, తిప్పారపు దయాకర్, గొట్టం మహేశ్, సాజిద్, వాహిద్, కనవేని సతీశ్, వేయికండ్ల నరేందర్, అమ్ముల భూమయ్య, గెల్లు ముత్యాలు, గెల్లు, మనోహర్, బైరగొని ప్రభాకర్, గజభీంకార్ రవీందర్, దొడ్ల తిరుపతి, గుర్రం కనుక భూషణం, ఎండీ సర్వర్, కోట సురేందర్ పాల్గొన్నారు.

**గుంపులలో ఇంటింటా ప్రచారం**

ఓదెల, నవంబర్ 24: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ గుంపుల గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పదేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి, ప్రజలు బీఆర్ఎస్‌కు ఓట్లు వేయాలని కోరారు. బీఆర్ఎస్ గెలిస్తేనే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మడ్డి శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ తిప్పారపు చిరంజీవి, ఉపసర్పంచ్ గట్టు మహేశ్ గౌడ్, మాజీ సర్పంచ్ ఉప్పుల సంపత్‌కుమార్, నాయకులు రాజుల కిషన్, నరేష్, శ్రీనివాస్, అశోక్, కుమార్ పాల్గొన్నారు.

**దాసరికి అండగా ఉందాం..**

పెద్దపల్లి టౌన్, నవంబర్ 24: పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి అండగా ఉందామని రెండో వార్డు కౌన్సిలర్ పస్తం మనుమంతు కోరారు. పట్టణంలోని రెండో వార్డు శాంతినగర్, రిజిస్ట్రేషన్ ఆఫీస్ లైన్, షిర్డీ సాయిబాబా దేవాలయం వీధుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌కు అండగా నిలువాలని కోరారు. ఇక్కడ రేండ్ల నాగరాజు, మహిళలు కొమురమ్మ, అంజలి,లక్ష్మి, చిలువేరు లక్ష్మి, తిరుమల, సాయి, జమ్ము,ఇమ్రాన్, రవి,మనోజ్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

**గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం**

సుల్తానాబాద్ రూరల్,నవంబర్24: మండలంలోని నారాయణపూర్‌లో బీఆర్ఎస్‌వై మండలాధ్యక్షుడు గుడుగుల సతీశ్, ఐతరాజ్‌పల్లిలో ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు క్యాదసి చంద్రమౌళి బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

**ఎలిగేడులో..**

ఎలిగేడు, నవంబర్ 24: మండలంలోని ధూళికట్ట, లాలపల్లిలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం చేశారు. బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎలిగేడు: నమూనా ఈవీఎంతో ప్రచారం చేస్తున్న నాయకులు



సుల్తానాబాద్ రూరల్ : మ్యానిఫెస్టో పత్రాలు ఇస్తున్న నాయకులు

**జూలపల్లిలో..**

జూలపల్లి, నవంబర్ 24 : పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ జూలపల్లి, పెద్దాపూర్, తేలుకుంటలో ఎన్నికల ప్రచారం చేశారు. తేలుకుంటలో జడ్పీటీసీ సభ్యుడు బొద్దుల లక్ష్మణ్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటె వేయాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ సర్పంచ్ సొల్లు పద్మశ్యామ్, ఎంపీటీసీ సభ్యుడు కత్తెర్ల శ్రీనివాస్, ఉప సర్పంచ్ చొప్పరి నర్సింగం, నాయకులు కూసుకుంట్ల రాంగోపాల్‌రెడ్డి, లాల్‌మహ్మద్, అంకూస్, తాజొద్దీన్, తొంటి బుచ్చయ్య, చొప్పరి శేఖర్, చిగురు రవీందర్‌రెడ్డి, మడ్డి శ్రీనివాస్, చిప్ప శ్రీకాంత్, తొగరు శ్రీనివాస్, పూరెల్లి గంగయ్య, కొండపెల్లి కృష్ణమూర్తి, కల్లెపెల్లి అంజయ్య, గడ్డమీద శ్రీనివాస్ పాల్గొన్నారు.




మాట్లాడుతున్న నాయకులు

## దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలి

పెద్దపల్లి టౌన్ నవంబర్ 24: పెద్దపల్లి ఎమ్మెల్యేగా దాసరి మనోహర్‌రెడ్డిని మూడోసారి గెలిపించాలని ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కల్వల మల్లేశ్ విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి చేసిన అభివృద్ధిని వివరించారు. పెద్దపల్లి పట్టణాభివృద్ధికి రూ. 200కోట్లు మంజూరు చేశారని చెప్పారు. ఎల్లమ్మగుండం చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేశారని వివరించారు. దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రజలు కాంగ్రెస్ నాయకులు చెప్పే మాటలు నమ్మితే మోసపోక తప్పదన్నారు. రైతులకు కేవలం 3 గంటలు కరెంట్ ఇస్తే సరిపోతుందని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు, రైతులకు ధరణితో కల్గిన లాభాలను గుర్తించాలన్నారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి దాసరి మనోహర్‌రెడ్డిని పెద్దపల్లి ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంపల్లి మల్లేశ్, అరికిల్ల మల్లేశ్, నెర్వట్ల రామస్వామి, మల్లెల రవీందర్, ముప్పిడి శ్రీనివాస్, మర్రిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు

పెద్దపల్లి, నవంబర్24: కాంగ్రెస్ పార్టీకి చెందిన పెద్దపల్లి మండలం కనగర్తి ఉప సర్పంచ్ నేరేళ్ల శ్రీకాంత్, నాలుగో వార్డు సభ్యురాలు గట్టు శారదాసాగర్ బీఆర్ఎస్‌లో చేరారు. పెద్దపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి తనయుడు దాసరి ప్రశాంత్‌రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇక్కడ సర్పంచ్ అశోక్ , ఆర్‌బీఎస్ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి ఉన్నారు.

**కేసీఆర్ పాలన నచ్చి గులాబీ గూటికి..**

సుల్తానాబాద్‌రూరల్, నవంబర్24: ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన నచ్చి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారని బీఆర్ఎస్ నాయకుడు, గర్రెపల్లి ఇన్‌చార్జి పడాల అజయ్‌గౌడ్, సర్పంచ్ వీరగోని సుజాత-రమేశ్‌గౌడ్ అన్నారు. గర్రెపల్లి గ్రామానికి చెందిన యాదవ సంఘం యూత్ దాదాపు 50 మంది సాగర్, మహేశ్, మధు, కుమార్, సతీశ్, అజయ్, శ్రీకాంత్, అంజి, సతీశ్, మహేశ్, అశోక్, సునీల్, శ్రావణ్, నవీన్ ప్రదీప్, అజయ్ కుమార్, నరేశ్, తిరుపతి, అరవింద్, రాజు, సది, అనిల్‌తో పాటు తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పడాల అజయ్‌గౌడ్, సర్పంచ్ వీరగోని సుజాత-రమేశ్‌గౌడ్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి పెద్ద సంఖ్యలో చేరుతున్నారని అన్నారు. అందరూ కష్టపడి బీఆర్ఎస్ గెలుపు కోసం పని చేయాలన్నారు. ఇంటింటా తిరిగి కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కారు గుర్తుకు ఓటు వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్ గ్రామశాఖఅధ్యక్షుడు జేటి సంపత్, విండో వైస్ చైర్మన్ దీకొండ శ్రీనివాస్, నాయకులు రాజ్‌కుమార్, కుందేళ్ల శ్రీనివాస్, కోట శ్రీను, కూకట్ల కుమార్, మల్లయ్య, హన్మంతరావు, రజినీ ఉన్నారు.



సుల్తానాబాద్ రూరల్ : గర్రెపల్లిలో బీఆర్ఎస్‌లో చేరుతున్న గ్రామస్తులు



పెద్దపల్లి: బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే దాసరి తనయుడు దాసరి ప్రశాంత్‌రెడ్డి, నాయకులు